

# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ,
జయశంకర్ భూపాలపల్లి,
వరంగల్, హన్మకొండ

సోమవారం 13-10-2025 పేజీలు : 8


వరంగల్, అక్టోబరు 12: జిల్లాలో ఖరీఫ్ వరి పంట దాదాపు పూర్తి కావొచ్చింది. జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు సైతం ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. గత రబీ సీజన్‌లో సన్న ధాన్యం బోనస్ డబ్బుల కోసం రైతులు ఎదురుచూస్తున్న ప్రస్తుత తరుణంలో ఈసారి ధాన్యం కొనుగోళ్లపై బోనస్ బకాయిల ప్రభావం పడే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం సన్న ధాన్యానికి క్వింటాళ్‌కు రూ.500 బోనస్ ఇస్తున్నట్లు ప్రకటించడంతో గత రబీతో పాటు ఖరీఫ్ సీజన్‌లోనూ జిల్లాలో రైతులు భారీగా సన్నధాన్యాన్ని సాగు చేశారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో పెద్ద మొత్తంలో సన్నధాన్యం వస్తున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. గత రబీ సీజన్‌లో రైతాంగం అత్యధికంగా సన్నధాన్యాన్ని సాగు చేసినప్పటికీ ప్రభుత్వం ప్రకటించిన బోనస్ మాత్రం ఇంకా ఇవ్వకపోవడంతో ఖరీఫ్ సీజన్‌లో సన్న ధాన్యాన్ని ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకుంటే తొందరగా డబ్బులు వస్తాయనే ఆలోచనలో రైతాంగం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం ద్వారా మద్దతు ధరతో పాటు బోనస్ కూడా ఇస్తుండటంతో ఎక్కువ శాతం రైతులు సొసైటీలు, ఐకేపీ కొనుగోలు కేంద్రాలకే ధాన్యం కొనుగోలు చేసేందుకు మొగ్గుచూపుతున్న ధాన్యం డబ్బుల చెల్లింపులు, బోనస్ ఆలస్యం వల్ల కొంత మంది రైతులు ప్రైవేటు వ్యాపారుల వైపుచూసే అవకాశాలు ఉన్నాయి. రాష్ట్రప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకునేందుకు బోనస్ ప్రకటించినప్పటికీ డబ్బులు చెల్లించడంలో ఆలస్యం కారణంగా రైతులు ఎదురుచూస్తున్నారు. ఆరుగాలం పండించిన పంటకు మద్దతు ధర సక్రమంగాలేక ఖర్చులు పెరిగిపోయి బోనస్ డబ్బులతోనైనా పెట్టుబడి సహాయంగా ఉపయోగపడుతుందని భావిస్తున్న రైతులు ప్రభుత్వం బోనస్ ఆలస్యంగా వేయడంతో కొంత నిరాశతో ఉన్నారు.



# ధాన్యం కొనుగోళ్లపై బోనస్ ఎఫెక్ట్

- రైతులకు నేటికీ అందని రబీ బోనస్
- జిల్లాలో ప్రారంభం కానున్న ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లు
- ప్రైవేటు వ్యాపారుల వైపు అన్నదాతల చూపు

ఎమ్మెల్యే దొంతిని పరామర్శించిన

## మంత్రి పొంగులేటి



4 లో..

పల్స్ పోలియో మనందరి

## ఆరోగ్య బాధ్యత

పల్స్ పోలియో కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 12, (ప్రజా జ్యోతి):**పోలియో భారిన పడకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేసుకునేలా చూడాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ స్నేహా శబరీష్, మునిసిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ లతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 0–5 ఏళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలి.

మిగతా 5లో...

# కాకతీయుల గడ్డ స్వర్ణాలకు అడ్డా

**జీవంజి దీప్తికి అభినందనలు తెలిపిన మాజీ మంత్రి ఎర్రబెల్లి**

**బంగారు పతకం సాధించిన పారా అథ్లెట్ జీవంజి దీప్తి కీ అభినందనలు తెలిపిన రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి**

**రాయపర్తి అక్టోబర్ 12,ప్రజా జ్యోతిః**వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం





కల్లెడ గ్రామానికి చెందినపారా అథ్లెట్ జీవంజి దీప్తి ఆస్ట్రేలియాలోనీ బ్రిస్బేన్ లో జరుగుతున్న విర్త్యూస్ వరల్డ్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ 2025 లో వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామానికి చెందిన అథ్లెట్ జీవంజి దీప్తి ఆదివారం జరిగిన ఫైనల్స్ లో గోల్డ్ మెడల్ సాధించింది. ఈ విషయం తెలుసుకొని పర్వతగిరి మండల ముద్దుబిడ్డ పారా అథ్లెట్ జీవంజి దీప్తి కి మరియు దీప్తి కోచ్,వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలియచేసి మరెన్నో పథకాలు సాధించాలని కోరుకుంటూ దేశ నలుమూలల కాకతీయ గడ్డ పై జీవంజి దీప్తి పేరు తార స్థాయి లో నిలవాలి అని జీవంజి దీప్తి కీ హార్దిక శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు దీంతో కల్లెడ గ్రామంలో ఉత్సవ వాతావరణం నెలకొంది.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష రేసులో పిప్పాల రాజేందర్

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి)ః**జయశంకర్



భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్నట్టు కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్ అన్నారు. జిల్లాలోని కాంగ్రెస్ కార్యకర్తల ఆకాంక్షలకు, అభిప్రాయాలకు న్యాయం చేయాలని, పార్టీ బలోపేతానికి నిస్వార్థంగా కృషి చేయాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీలో 2008 నుంచి 2014 వరకు యూత్ కాంగ్రెస్ లోపని చేయడం జరిగిందనీ 2021 లో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులుగా పనిచేసి పార్టీకి సేవలందించే క్రమంలో నన్ను గుర్తించిన పార్టీ నాకు భూపాలపల్లి కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ గా అవకాశం కల్పించడం జరిగిందని అన్నారు. పార్టీని గ్రామ స్థాయిలో నుండి జిల్లా స్థాయివరకు మరింత బలోపేతం చేసి, యువత, మహిళలు, కార్మికులు, రైతులు సహా అన్ని వర్గాలను పార్టీలో చేర్చడం ద్వారా మళ్ళీ కాంగ్రెస్ ప్రభావాన్ని నెలకొల్పేందుకు ప్రణాళికాబద్ధంగా పని చేయాలనే సంకల్పంతో ఈ నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. ఈ బాధ్యతను నా మీద వేయాలని కోరుతూ జిల్లా నిబద్ధ కార్యకర్తలు, నాయకులు, మరియు పెద్దల ఆశీర్వాదం కోరుతున్నాననిజిల్లా పార్టీ అధ్యక్ష పదవికి పోటీ చేయాలనే నా అభ్యర్థిత్వాన్ని ప్రజాస్వామ్యపరంగా పరిశీలించి, తగిన మద్దతును ఇవ్వాలని ఆయన కోరారు.

## డిప్యూటీ కలెక్టర్ ను సన్మానించిన ‘ బండి సతీష్’

**దామెర, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి):**దామెర మండలం ఊరుగొండ



గ్రామం నుండి నూతనంగా గ్రూప్ 1 ద్వారా డిప్యూటీ కలెక్టర్ గా నియమితులైన మహమ్మద్ అహ్మద్ ను ముదిరాజ్ నాయకుడు బండి సతీష్ ఘనంగా సన్మానించారు. కుల, మతాలకు అతీతంగా ఒకరినొకరు వరుసలు కలుపుకుని ప్రేమ, ఆప్యాయతలతో పలకరించుకునే ఒక చిన్న గ్రామం నుండి ఉన్నత చదువులు చదివి గ్రూప్ 1 లో డిప్యూటీ కలెక్టర్ గా ఎంపికై.. ప్రస్తుతం మెదక్ లో విధులు నిర్వహిస్తున్న ఊరుగొండ గ్రామ ముద్దు బిడ్డ మహమ్మద్ అహ్మద్ గ్రామ మస్జీద్ కమిటీ, మరియు గ్రామ పెద్దమనుషులు, అన్ని వర్గాల ప్రజల ఆధ్వర్యంలో ర్యాలీ తో ఆహ్వానించుకుని సన్మానించుకోవడం జరిగినది. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబం నుండి ఎంతో శ్రమతో కష్ట పడి చదివి తన ఆశయాన్ని సాధించు కోవటం గర్వించే విషయమన్నారు. యువత అహ్మద్ ను ఆదర్శంగా తీసుకొని ఉన్నత మైన స్థానాలకు ఎదుగాలన్నారు. ఊరుగొండ గ్రామస్తులు పెద్ద మొత్తంలో తరలి వచ్చి డిప్యూటీ కలెక్టర్ ను సన్మానించి గ్రామంలోకి ఆహ్వానించారు.

# చిన్నారి నీ ఆశీర్వదించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డీ

**రాయపర్తి, అక్టోబర్ 12,ప్రజా జ్యోతిః**

వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ తుళ్ల సంపత్ కూతురు నీతిలా నేహా నూతన వస్త్ర ఫలా పుష్పలంకరణ కార్యక్రమంలో ఆదివారం పాల్గొని చిన్నారినీఆశీర్వదించినఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. మరియు రాయపర్తి మండల మాజీ ఎంపీపీ అనీమిరెడ్డి, మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్ ,బిఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ముఖ్య నాయకులు కర్ర రవీందర్ రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధులు



గజావెల్లి ప్రసాద్, ఉబ్బని సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు అండ దండగా ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్

**పరుపాటి శ్రీనివాస్ రెడ్డి**




**రాయపర్తి అక్టోబర్ 12 ప్రజా జ్యోతిః** వరంగల్ జిల్లా రాయపర్తిండలంలోని 40 గ్రామాలలో బాధితులకు అండగా ఎస్సార్ ఆర్ ఫౌండేషన్ పని చేస్తుందని వారి కష్టసుఖాలతో పాలుపంచుకుంటున్నారని ఎస్సార్ అర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారంవరంగల్ జిల్లా రాయపర్తి మండలం సన్నూర్ గ్రామంలోనిరుపేద కుటుంబాలకు చెందినకొత్తోజు సోమయ్య చారీ,వంగ యాకంత,చేరిపల్లి రాములు ఇటీవల వివిధ కారణాల వల్ల మరణించగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఒక్కో కుటుంబనికి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ లను సహాయం చేసినఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన రాయపర్తి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ముఖ్య నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధి గజవెల్లి ప్రసాద్, ఫౌండేషన్ కో ఆర్డినేటర్ ఉబ్బని సింహాద్రి స్థానిక నాయకులు అయిన తాజా మాజీ సర్పంచ్ నలామాష సారయ్య బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు పోతుల కొమురుమాళ్ళు, మాజీ ఉప సర్పంచ్ పయ్యాల కొమురుమాళ్ళు, పార్టీ ముఖ్య నాయకులు చిన్నపాక శ్రీను, వంగళ ఐలయ్య, చిన్నపాక వెంకన్న, తండల రాజు, రాపాక మురళి తదితరులు పాల్గొన్నారు.

# జిలుగుల గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమం

**5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు**

**ఏఎన్ఎం ఆశా వర్కర్లు ఆధ్వర్యంలో**



**ఎల్కతుర్తి అక్టోబర్ 12 ( ప్రజా జ్యోతి):**

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని జీలుగుల గ్రామపంచాయతీ పరిధిలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ప్రభుత్వం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం గ్రామంలోని ఏఎన్ఎం ఆశ వర్కర్ల ఆరోగ్యశాఖ సిబ్బంది ఆధ్వర్యంలో పుట్టినప్పటినుంచి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగింది. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఆరోగ్య సహాయకులు ఏఎన్ఎం ఆశా వర్కర్లు చురుకుగా పాల్గొన్నారు చిన్నారులు ఏ ఒక్కరు మిగలకుండా అందరికీ పల్స్ పోలియో చుక్కలు వెయ్యాలని సిబ్బంది తల్లిదండ్రులను కోరారు శిశువుల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు విశేష స్పందన చూపించారు తల్లిదండ్రులు తమ పిల్లలను ఉదయము నుంచే కేంద్రాలకు తీసుకువచ్చి చుక్కలు వేయించగా గ్రామస్తులు కూడా స్వచ్ఛందంగా పాల్గొని సహకారం అందించారు పోలియో నిర్మూలనలో భాగంగా ప్రతి ఇంటిని సందర్శించి మిగిలిన పిల్లలకు కూడా పోలియో చుక్కలు వేయాలనే దిశగా సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టారు ఆరోగ్యానికి తావు లేకుండా శరీరక దివ్యాంగత్వం రాకుండా చిన్నారుల రక్షణ కోసం ప్రతి తల్లి తండ్రి తప్పనిసరిగా పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రావుల సందీప్ కుమార్, గ్రామ బిల్ కరోబార్ ఎండి. హైమద్ పాష ఏఎన్ఎం రేటా, ఆశా వర్కర్లు పి. పద్మ, ఆరెపల్లి రాధిక, గ్రామ మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞానాన్ని బోధించేదే భగవద్గీత

**త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం చేస్తున్న ఇందు జ్ఞాన వేదిక కమిటీ సభ్యులు**




**నడికూడ అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి):** హనుమకొండ జిల్లా నడికూడ మండల పరిధిలోని దసరా పండుగ పురస్కరించుకొని త్రైత సిద్ధాంతంబిప్రబోధ సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ అధ్యక్షులు రావుల తిరుపతి, ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగేశ్వర్లు రచించినటువంటి త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథాలను మండలంలోని ఆదివారం త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథములో పరిచయ ప్రచార కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కమిటీ అధ్యక్షులు తిరుపతి మాట్లాడుతూ, దశ అంటే పది అని, ర అంటే నశింప జెయడం అని అర్థం ఐదు కర్మేంద్రియాలు, ఐదు జ్ఞానేంద్రియాలు యోగ మార్గంలో నశింప జే యడం అంటే మొత్తం పది ఇంద్రియాలను జయించడమే దసరా పండగ యొక్క అర్థం అని అందరూ తెలుసుకోవాలని గురువు గ్రంథాలలో వ్రాశారు అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ అధ్యక్షులు రావుల తిరుపతి, సభ్యులు సతీష్ చారి, రమేష్ చారి, గోపికృష్ణ, కుమారస్వామి, రాంబాబు, రామస్వామి, రవీందర్ రెడ్డి, సంతోష్, రాహుల్ చారి, శ్రావణ్ చారి, అభిరామ్ చారి, సిద్ధార్థ్ చారి, జ్యోతి, ప్రియాంక, సరిత, పద్మ, చంద్రమ్మ, రాధిక, దివ్య, బిజేష్ రావు, శ్రీదేవి,నక్షత్ర, ఆశ్రిత, అద్వితీయ, జ్ఞాన ప్రచారంలో పాల్గొన్నారు.



## సిజెఐ గవాయిపై జరిగిన దాడిని
# నిరసిస్తూ చలో ములుగు కలెక్టరేట్ విజయవంతం చేయండి


**- ఎంఎస్పీ ములుగు జిల్లా కార్యదర్శి కాడపాక శ్యామ్ మాదిగ**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** భారత దేశ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయిపై జరిగిన దాడిని నిరసిస్తూ నేటి చలో ములుగు జిల్లా కలెక్టరేట్ విజయవంతం చేయాలని,సిజెఐ బిఆర్ గవాయి పైన దాడి చేసిన వ్యక్తిపై దేశ ద్రోహం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఎంఎస్పీ ములుగు జిల్లా కార్యదర్శి వెంకటాపూర్ మండల ఇంచార్జి కాడపాక శ్యామ్ మాదిగ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశఅత్యున్నత న్యాయ స్థానంలో ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న బిఆర్ గవాయిపై దాడి జరగడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బిఆర్ గవాయి ఒక దళిత బిడ్డ కాబట్టి ఆయనపై జరిగిన దాడిని యావత్తు దేశంలో ఉన్న దళిత సమాజంపై, న్యాయ వ్యవస్థ మీద భారత రాజ్యాంగం మీద జరిగిన దాడిగా భావిస్తున్నామని అన్నారు.బిఆర్ గవాయి దళితుడు కాబట్టే దళితులు మమ్మల్ని ఏం చేయలేరనే అహంకారం ఆ దాడి చేసిన లాయర్ లో ఉందని,కాబట్టే కోర్టు హాలు అని చూడకుండా దేశ అత్యున్నత సుప్రీంకోర్టు లో ప్రధాన న్యాయమూర్తిగా ఉన్నాడని కూడా లెక్క చేయకుండా తన కాలికి ఉన్న బూటును తీసి గవాయిపై విసిరాడని ఇది ముమ్మాటికి దురహంకార చర్య అని అన్నారు.79 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఒక దళితుడు ఈ దేశ సర్వోన్నత న్యాయస్థానంలో ప్రధాన న్యాయమూర్తి అవ్వడాన్ని జీర్ణించుకోలేక తప్పుడు కారణాలు చూపిస్తూ ఆ లాయర్ దాడి చేశాడని,దాడి వెనుక కుల అహంకారం కనిపిస్తుందని కుల అహంకారంతో దాడి చేసిన ఆ వ్యక్తిపై దేశద్రోహం కేసు నమోదు చేసి దాడి చేసిన లాయర్ ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గవాయిపైన జరిగిన దాడిని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని దాంట్లో భాగంగా సోమవారం ములుగు జిల్లా కలెక్టరేట్ ముట్టడి నిర్వహిస్తామని,ఈ చలో కలెక్టరేట్ కార్యక్రమంలో ప్రతి దళిత బిడ్డ సంఘాలకు అతీతంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టబోయే నిరసన కార్యక్రమానికి అధిక సంఖ్యలో తరలివచ్చి సిజెఐ గవాయికి మద్దతుగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు.

# జిల్లా అధ్యక్ష రేసులో ముకిరాల మధువంశీకృష్ణ

**చిట్యాల ( ప్రజా జ్యోతి) అక్టోబర్ 12:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్నట్టు జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధువంశీకృష్ణ తెలియపరిచారు. ఈ సందర్భంగా ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలోని కాంగ్రెస్ కార్యకర్తల ఆకాంక్షలకు అభిప్రాయాలకు న్యాయం చేయాలని పార్టీ బలోపేతానికి నిస్వార్థంగా కృషి చేయాలన్న సంకల్పంతో అధ్యక్ష పదవిని కోరుతున్నట్లు వివరించారు. ప్రతిపక్షాల ఆరోపణలు తట్టుకొని అన్యాయ కేసులకు గురి అయినప్పటికీ కాంగ్రెస్ జెండా పట్టుకున్న పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా మద్దతుగా నిలిచానని తెలిపారు పార్టీని గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు బలోపేతం చేసి యువతను మహిళల ను కార్మికులను రైతుల ను చేర్పించడమే ధ్యేయంగా నిర్ణయించుకొని జిల్లా అధ్యక్ష పదవిని కోరడానికి మద్దతు తెలపాలని ఈ సందర్భంగా ముకిరాల మధువం శ్రీకృష్ణ కోరారు.


ALL INDIA CONGRESS COMMITTEE
Application form for President, District Congress Committee



## వల్లభాపూర్ గ్రామంలో విజయవంతంగా పల్స్ పోలియో కార్యక్రమం

**ప్రతిసారి రెండు చుక్కలు పోలియోపై విజయం**

**ఎల్కతుర్తి అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి):** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని వల్లభాపూర్ గ్రామంలో ఆదివారం పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ప్రతిసారి రెండు చుక్కలు పోలియోపై విజయం అనే నినాదంతో ఐదు సంవత్సరాల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించడం జరిగింది. గ్రామంలోని గ్రామపంచాయతీ అంగన్వాడి కేంద్రం ప్రాథమిక పాఠశాల ప్రాంగణ కేంద్రాలలో ఆరోగ్య శాఖ సిబ్బంది చురుకుగా పనిచేశారు తల్లిదండ్రులు తమ చిన్నారులను తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించగా ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి చుక్కలు వేయించని చిన్నారులను గుర్తించి వారికి కూడా టీకాలు అందించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఆరోగ్య కార్యకర్తలు పోలియో వ్యాధి నిర్మూలన ప్రాముఖ్యతను వివరించారు. ఆరోగ్య విభాగ అధికారులు మాట్లాడుతూ, ప్రతిసారి రెండు చుక్కలతో మన పిల్లలను పోలియో వ్యాధి నుంచి రక్షించవచ్చు దేశం మొత్తం పోలియో రహితంగా మారాలంటే ప్రతి తల్లిదండ్రి తమ బాధ్యతగా భావించి పోలియో చుక్కలు వేయించాలని సూచించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది ఆరోగ్యశాఖ ఏఎన్ఎం గ్రామపంచాయతీ సిబ్బంది ఆశా వర్కర్లు కార్యకర్తలు తల్లిదండ్రులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## హనుమకొండ డిసిసి అధ్యక్ష పదవికి తౌటం రవీందర్ దరఖాస్తు

**హనుమకొండ, అక్టోబర్ 12(ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష స్థానానికి దరఖాస్తులు స్వీకరించడానికి హనుమకొండ డిసిసి భవన్‌లో విచ్చేసిన ఏఐసీసీ అబ్జర్వర్ శ్రీ నవజ్యోతి పట్నాయక్ (ఒడిశా) ను కలిసి, టీపీసీసీ ఓబీసీ కోఆర్డినేటర్ తౌటం రవీందర్ తన దరఖాస్తును సమర్పించారు.1988 సంవత్సరంలో మండల ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడిగా కాంగ్రెస్ రాజకీయ ప్రయాణం ప్రారంభించిన తౌటం రవీందర్, అనంతరం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు, డిసిసి ప్రధాన కార్యదర్శి, డిసిసి ఉపాధ్యక్షుడు, రాష్ట్ర ఓబీసీ సెల్ కన్వీనర్, రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర ఓబీసీ కోఆర్డినేటర్ వంటి పదవుల్లో పార్టీకి సేవలు అందించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా, లేకపోయినా 37 సంవత్సరాలుగా అంకితభావంతో పార్టీతోనే కొనసాగుతున్నానని ఆయన తెలిపారు. “కన్నతల్లిలాంటి కాంగ్రెస్ పార్టీతో జీవనం ముడిపడి ఉంది. ఎన్నో అవాంతరాలు ఎదురైనా పార్టీని విడిచిపెట్టలేదు. విశ్వాసం, నమ్మకం, అంకితభావంతో పనిచేసిన తమలాంటి వారిని గుర్తించి ఆదరించాలని” ఏఐసీసీ అబ్జర్వర్‌కి తౌటం రవీందర్ విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.



## అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టివేత

**వేకుమట్ల అక్టోబర్ 12 ప్రజాజ్యోతి న్యూస్:** వేకుమట్ల మండలంలో ఆదివారం తెల్లవారుజామున పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులకు ఎంపెడు గ్రామం నుండి నగరం గ్రామానికి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఉడుత వెంకటేష్,రొంట్ల అవినాష్ రెడ్డి ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగింది.అదేవిధంగాఎలాంటి పర్మిషన్ లేకుండా మధ్యాహ్నం సమయంలో ఇసుకను తరలిస్తున్న రామకృష్ణాపూర్(వి) గ్రామానికి చెందిన అప్పని రమేష్ అను వ్యక్తి పై కూడా కేసు నమోదు చేసి ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు ఎస్సై దాసరి సుధాకర్ తెలిపారు.ట్రాక్టర్లకు నెంబర్ ప్లేట్స్,పర్మిషన్, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ట్రాక్టర్ నడిపే డ్రైవర్ బ్లూటూత్,ఇయర్ ఫోన్స్ వాడిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.వారి వెంట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని మోడీ ప్రభుత్వం వెంటనే ఆమోదించాలని

**బీసీ హక్కుల సాధన సమితి మండల నాయకులు డిమాండ్**



**నల్లబెల్లి/ అక్టోబర్ 12( ప్రజా జ్యోతి ):** బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని ప్రధాన మంత్రి మోడీ ప్రభుత్వం వెంటనే ఆమోదించాలని బీసీ హక్కుల సాధన సమితి మండల నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యా.ఉద్యోగ రంగాల్లో 42శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి చట్టాన్ని ఆమోదించకుండా బీసీ వ్యతిరేక వైఖరితో వ్యవహరించడం వల్లే రాష్ట్రంలో రిజర్వేషన్ల ప్రక్రియలో ఆటంకాలు ఏర్పడుతున్నాయని మండల కన్వీనర్లు జక్కుల భగత్, బొడిగె వంశీ, జక్కుల తరుణ్, జక్కుల మణిదీప్, జక్కుల కార్తీక్ లు తెలిపారు.మండల కేంద్రంలోని నల్లబెల్లి బస్టాండ్ ఆవరణలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ, బుట్టంగారి మాధవరెడ్డి హైకోర్టులో వేసిన కేసు ప్రతులను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీలో ఆమోదించిన చట్టాన్ని గవర్నర్ కేంద్రానికి పంపినా, దాన్ని 9వ షెడ్యూల్‌లో చేర్చకుండా మోడీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.మోడీ ప్రభుత్వం కారణంగానే తెలంగాణ బీసీలకు రిజర్వేషన్లు దక్కకుండా పోతున్నాయని మండల నాయకులు పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా అన్ని రాజకీయ పార్టీలు, బీసీ సంఘాలను కలుపుకొని ఐక్య కార్యాచరణతో బలమైన ఉద్యమాన్ని చేపట్టి, బీసీ రిజర్వేషన్ల చట్టం 9వ షెడ్యూల్‌లో చేరేలా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వైనాల వీరస్వామి, పండుగ తరుణ్, బొడిగే చంద్రకాంత్, ఎలబోయిన హిమవంత్, అల్లె రాంచరణ్, సంగెం సిద్దూ, గడ్డం రితీష్, జక్కుల భార్గవ్, బన్నీ కళ్యాణ్, తదితర బీసీ హక్కుల సాధన సమితి మండల నాయకులు పాల్గొన్నారు.

# గణేష్ దశదిన కర్మలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



**రాయపర్తి అక్టోబర్ 12 ప్రజా జ్యోతి:** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన స్వర్గీయ గణేష్ కుటుంబ సభ్యులనుపరామర్శించి,ప్రగాఢసానుభూతిని అందజేసినమండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి,టీపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం రాయపర్తి మండలం,పణ్య నాయక్ తండాకు చెందిన గ్రామ పార్టీ అధ్యక్షుడు లునవత్ కిషన్ నాయక్ కుమారుడు స్వర్గీయ గణేష్ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్ని,చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేసినతొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్అధ్యక్షుడుజాటోత్ హామ్యా నాయక్ వర్ధన్నపేట ఏఎంసి వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,మండల ముఖ్య నాయకులుపెండ్లిమహేందర్‌రెడ్డి,మాచర్లప్రభాకర్,భూక్యసమ్మయ్య ,రెంటాలగోవర్ధన్‌రెడ్డి,జినుగురత్నాకర్‌రెడ్డి,ఉగుల యాదగిరి,ఉళగులనర్సయ్య,మూనవత్‌రవినాయక్,ఐరెడ్డిఎల్లారెడ్డి, ఎనగందులమురళి,చిర్రమల్లయ్య, కాంచనపల్లి వనజారాణి,చెవ్వు కాశీనాథం,గుగులోతుయాకుబ్,భూక్యగోపాల్,భూక్య రమేష్,ఆంగోతురాజేందర్,ఆంగోత్‌చెన్రునాయక్,నగేష్ తదితరులు పాల్గొన్నారు..

# చిన్నారి నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు

**-పల్స్ పోలియో కార్యక్రమం అంగన్వాడి టీచర్ అంబాల విజయ ఆధ్వర్యంలో**





**ఎల్కతుర్తి అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ కమ్యూనిటీ హాల్లో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించారు. పోలియో వ్యాధిని నిర్మూలించడానికి భారత ప్రభుత్వం చేపట్టిన బ్రహత్తర మైన కార్యక్రమం ఇది 1995లో ప్రారంభమైంది 0 నెలల నుండి ఐదు సంవత్సరాల పిల్లలకు నోటి ద్వారా ఇచ్చే చుక్కలను వేయడము దీని ముఖ్య ఉద్దేశము దో బోంద్ జిందగీకి నిండు జీవితానికి రెండు చుక్కలు ఈ కార్యక్రమము ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మూడు రోజులు ఉంటుంది మొదటి రోజు ఎవరైనా రాకుంటే రెండవ రోజు ఇంటింటికి వెళ్లి నెంబర్స్ రాసి మిస్ అయిన పిల్లలకు పోలియో చుక్కలు వేస్తాము ప్రతి పిల్లవానికి రెండు చుక్కలు తప్పకుండా వేయించాలి. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి హెల్త్ డైరెక్టర్ రాజశేఖర్ హెల్త్ సూపర్వైజర్ రామచంద్ర ఎంపీహెచ్ఏ రాజేష్ కుమార్ అంగన్వాడీ టీచర్ అంబాల విజయ ఆశ కార్యకర్తలు రజిత, సంధ్య, శ్రావణి, గౌతమి, కిరణ్ తల్లితండ్రులు పిల్లలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దొంతి ని పరామర్శించిన చెన్నారావుపేట మండల రిపోర్టర్స్



**చెన్నారావుపేట అక్టోబర్ 12 ( ప్రజా జ్యోతి):** నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తల్లి దొంతి కాంతమ్మ ఇటీవల మృతి చెందగా ఆదివారం చెన్నారావుపేట మండల ప్రెస్ కమిటీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ని కలిసి పరామర్శించారు. దివంగత దొంతి కాంతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రెస్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ సుభాన్, వీరారెడ్డి, రమేష్ యాదవ్, కూస సుదర్శన్, అమ్మనాయక్, బుచ్చిరెడ్డి, రాజు, రజాకర్, అశోక్, భాస్కర్ పాల్గొన్నారు.

# కురుమ కుల సంఘం నూతన కమిటీ ఎన్నిక



**వరంగల్ సిటీ, అక్టోబర్ 12(ప్రజాజ్యోతి):** వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధి రంగశాయిపేటలో కురుమ కుల సంఘం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. స్థానిక కురుమ సంఘం భవనంలో సంఘం సభ్యులు సమావేశమై కమిటీని ఎన్నుకున్నారు. సంఘం గౌరవ అధ్యక్షులుగా మండల సీతారాములు, నూతన అధ్యక్షులుగా మండల హరీష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా మండల ప్రభాకర్, మండల రాములు, ప్రధాన కార్యదర్శిగా జినుక రమేష్, కార్యదర్శులుగా కంచ మల్లయ్య, కోశాధికారి మండల రాంబాబు(పెద్ద), కార్యవర్గ సభ్యులుగా మండల నరసింహా రాములు, అన్న రాజ్ కుమార్, దూడె పరమేష్, మండల శివరాం, కంచ శివ, ఆర్గనైజెర్స్ గా గొట్టే కుమారస్వామి, జినుక కుమార్, మండల రమేష్ లను ఎన్నుకోవడం జరిగింది. ముఖ్య సలహాదారులుగా కర్రె కొమురయ్య, చిగిరి కుమారస్వామి, మండల ఐలయ్య, గౌడ సాంబయ్య, కొంగండి రాజేశ్వర్, మండల యాదగిరి, జింక దేవేందర్, మండల పెద్ద రాములు, మండల శ్రీనివాస్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘ అభివృద్ధికి, సభ్యుల సంక్షేమానికి కృషి చేస్తామని నూతనంగా ఎన్నుకోబడిన సభ్యులు తెలియజేశారు.

# ఎమ్మెల్యే దొంతిని పరామర్శించిన మంత్రి పొంగులేటి

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 12, (ప్రజా జ్యోతి):** నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాతృమూర్తి దొంతి కాంతమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. హనుమకొండ లోని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నివాసానికి చేరుకున్న రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే వంశీచంద్ రెడ్డి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, తదితరులతో కలిసి దొంతి కాంతమ్మ చిత్రపటం వద్ద పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దొంతి మాధవరెడ్డి కుటుంబ సభ్యులను రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అంతకుముందు రాష్ట్ర మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి దొంతి కాంతమ్మ చిత్రపటం వద్ద పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



# ఆర్టిఐ జాతీయ అధ్యక్షుల చేతుల మీదుగా మండల అధ్యక్షులు ఎర్రోళ్ల సతీష్ కుమార్ కు ఘన సన్మానం



**ఎల్కతుర్తి అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి):** హైదరాబాద్ రవీంద్రభారతిలో సమాచార హక్కు చట్టం ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమానికి ఎల్కతుర్తి మండలం నుండి పెద్ద సంఖ్యలో హైదరాబాద్ కు బయలుదేరారు ఈ సందర్భంగా ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు కోతులనడుమ గ్రామానికి చెందిన ఎర్రోళ్ల సతీష్ కుమార్ మాట్లాడుతూ, ప్రజలకు,ప్రభుత్వ అధికారులకు ఎవరికైనా అన్యాయం జరిగినదని తెలిసినచో సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం తెలుసుకొని వారికి న్యాయం జరిగే విధంగా ఈ సమాచారం హక్కు చట్టం పనిచేస్తుందని అన్నారు,మండల స్థాయి లో అన్యాయన్నీ అరికట్టే విధంగా ఆర్ టి ఐ ని ప్రజలలోకి వెళ్ళి వారి సమస్యలు తెలుసుకొని సామాన్యులకు ఆర్ టి ఐ గురించి పూర్తిగా అవగాహన కల్పిస్తున్న ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల సతీష్ కుమార్ ను గుర్తించి ఆర్ టి ఐ వ్యవస్థాపక అధ్యక్షులు చంటి ముదిరాజ్ చేతుల మీదుగా సన్మానం చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు పొన్నబోయిన మధుకర్,ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్,వర్కింగ్ ప్రెసిడెంట్ సంపత్ యాదవ్,ఆర్ టిఐరాష్ట్ర స్థాయిలో సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించడం ప్రతి ఒక్కరి బాధ్యత

**– వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



**హనుమకొండ అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి):** ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించడం ప్రతి ఒక్కరు బాధ్యత అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి , హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ లతో కలిసి పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఐదు సంవత్సరంలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించడం ప్రతి ఒక్క పౌరుని బాధ్యత అని, భవిష్యత్తులో వారికి ఎలాంటి ఆరోగ్యపరమైన సమస్యలు రాకుండా పోలియో వ్యాధి బారిన పడకుండా ఉండాలంటే కార్యక్రమం నిర్వహించిన ప్రతిసారి పోలియో చుక్కలు వేయించాలన్నారు. 1995 నుండి మనదేశంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. పట్టణ పరిధిలో దాదాపు 150 పోలియో చుక్కల కేంద్రాలు ఏర్పాటు చేశారని కావున ఆ పరిధిలోని పిల్లలందరినీ తీసుకురావడం కేవలం అధికారుల బాధ్యత అనుకోకుండా ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు.మూడు రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో ప్రతి వీధిలోని ప్రతి ఇంటిలోని పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని, ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు పోలియో చుక్కలు తప్పకుండా వేయించాలన్నారు.ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలో ఐదు సంవత్సరాల వయసున్న పిల్లలు సుమారు 85000 మంది ఉన్నారని , వీరందరికీ పోలియో చుక్కలు వేసేందుకు గాను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు , కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఆరోగ్యఉప కేంద్రాలు అంగన్వాడీ కేంద్రాలు, ,పాఠశాలల్లో 472 పోలియో చుక్కల కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈరోజు వేయించుకోని పిల్లల కోసం రేపటినుండి రెండు రోజులు ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని, ఆరోగ్య సిబ్బందితోపాటు అంగన్వాడీ కార్యకర్తలు, మెప్మా మహిళా సమాఖ్య, నర్సింగ్ విద్యార్థులు, మున్సిపల్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు తెలిపారు. 1995 నుంచి దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్నాయని అన్నారు. పోలియో వచ్చినట్లయితే జీవితాంతం బాధపడాల్సి ఉంటుందని, కాబట్టి తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలన్నారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని వార్డులను సందర్శించి బాలింతలతో మాట్లాడి వారి ఆరోగ్య స్థితిని, అలాగే అక్కడ తల్లికి బిడ్డకు అందుతున్న వైద్య సేవలను గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.రాష్ట్ర పరిశీలకులు జే.వి. శ్రీనివాసరావు , డాక్టర్ ప్రసాద్, అశోక్ లు పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో పలు పల్స్ పోలియో కేంద్రాలను సందర్శించి కార్యక్రమ అమలు తీరును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ. అప్పయ్య, రెడ్ క్రాస్ పాలకమండలి సభ్యులు ఇ. వి. శ్రీనివాసరావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి జయంతి,అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ టి.మదన్ మోహన్ రావు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ మహేందర్, జిల్లా టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ హిమబిందు , ట్రై సిటీస్ అపార్ట్మెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు రెంటాల కేశవరెడ్డి, జిల్లా మాస్ మీడియా అధికారి వి అశోక్ రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ గీత, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# టి సి ఎ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా డా.విజయచందర్ రెడ్డి



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 12, (ప్రజా జ్యోతి):** రూరల్ క్రికెట్ ఆన్ గ్లోబల్ వికెట్ అనే లక్ష్యంతో ఈరోజు హైదరాబాద్‌లోని ఐఎంఏ భవన్లో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టిసిఏ) సర్వ సభ్య సమావేశం ఘనంగా జరిగింది.ఈ సమావేశంలో కొత్త అపెక్స్ కౌన్సిల్ ఎన్నికలు నిర్వహించబడగా హనుమకొండకు చెందిన డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి టి సి ఎ లో కోశాధికారిగా కీలక బాధ్యతలు నిర్వహించిన ఆయనను ఆదివారం ఏకగ్రీవంగా టి సి ఎ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ "గ్రామీణ ప్రాంతాల్లో క్రికెట్ అభివృద్ధి దిశగా మరింత దృష్టి సారిస్తాం.పట్టణాలకే పరిమితమైన క్రీడా అవకాశాలను గ్రామాలకు విస్తరించడం మా ప్రధాన సంకల్పం.గ్రామీణ ప్రాంతాల యువ క్రీడాకారులకు శిక్షణా సదుపాయాలు, మౌలిక వసతులు, మరియు రాష్ట్ర స్థాయి గుర్తింపు లభించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.రూరల్ క్రికెట్ ఆన్ గ్లోబల్ వికెట్ అనే ధ్యేయంతో తెలంగాణలో ప్రతిభావంతులైన యువతను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రోత్సహించడమే మా లక్ష్యం" అని పేర్కొన్నారు.టి సి ఏ సభ్యులు, క్రీడాభిమానులు మరియు ప్రతినిధులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి,కొత్త బాధ్యతల్లో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# "నిండు జీవితానికి రెండు చుక్కలు.

## పోలియో చుక్కలతో ఆరోగ్యవంతమైన భవిష్యత్

**పరకాల, అక్టోబర్ 12, (ప్రజా జ్యోతి):** పోలియో నిర్మూలన దిశగా ఆదివారం నాడు పరకాల పట్టణంలో 'నిండు జీవితానికి రెండు చుక్కలు' అనే నినాదంతో పోలియో చుక్కల కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని బస్టాండ్ ఆవరణలో స్థానిక వైద్య మరియు ఆరోగ్య శాఖ సంయుక్తంగా చేపట్టింది.ఈ సందర్భంగా, పరకాల 9వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి ముఖ్య అతిథిగా హాజరై, అక్కడికి వచ్చిన తల్లిదండ్రులకు పోలియో చుక్కల ప్రాముఖ్యతను వివరించారు. "పుట్టిన మొదటి రోజునుండి ఐదేళ్ళ వయస్సు వరకు ఉన్న ప్రతి ఒక్క పిల్లవాడు పోలియో చుక్కలు తప్పక వేయించుకోవాలి. ఇది మన సమాజాన్ని పోలియో రహితంగా మార్చే మార్గం" అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి స్థానిక వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు, వాలంటీర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పిల్లలతో వచ్చిన తల్లిదండ్రులు ఎంతో చురుకుగా తమ పిల్లలకు చుక్కలు వేయించడంతో కార్యక్రమం విజయవంతంగా సాగింది.



# పల్స్ పోలియో మనందరి ఆరోగ్య బాధ్యత

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 12, (ప్రజా జ్యోతి):** పోలియో భారిన పడకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేసుకునేలా చూడాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, మునిసిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ లతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 0–5 ఏళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలి. పల్స్ పోలియో కార్యక్రమం అనేది మన దేశ ఆరోగ్య రంగంలో ఒక ఎంతో ముఖ్యమైన కార్యక్రమం. భారతదేశాన్ని పోలియో రహితంగా మార్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసికట్టుగా ఎన్నో ప్రయత్నాలు చేస్తూ వస్తున్నాయి. అనంతరం హాస్పిటల్ లో మెటర్నటీ వార్డును సందర్శించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యుడు ఈవి శ్రీనివాస్ రావు, డీఎంహెచ్ ఓ డాక్టర్ .అప్పయ్య, జిఎంహెచ్ సూపరెండెంట్ విజయ లక్ష్మి, సీనియర్ నాయకులు సెయింట్ పాల్ ఆనంద్ తదితరులు ఉన్నారు.

# మద్యం దుకాణాలకు దరఖాస్తులు ఆహ్వానం

## ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ అధికారి అనిత



**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి) :** జిల్లాలోని 50 మద్యం దుకాణాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ అధికారి అనిత తెలిపారు. 01 ఎస్.టి. సామాజిక వర్గానికి కేటాయించగా, ఎస్సీ సామాజిక వర్గానికి 05, గౌడ సామాజిక వర్గానికి 13 కేటాయించగా, 31జనరల్ కేటగిరి క్రింద ఉన్నాయన్నారు. ఆసక్తిగల దరఖాస్తుదారులు ఎలాంటి ఒత్తిడి లేకుండా, నిర్భయంగా దరఖాస్తు చేసుకోవచ్చని ఏదైనా మద్యం దుకాణానికి తక్కువ దరఖాస్తులు వచ్చినచో ఆర్.సి. నోటిఫికేషన్ జారీ చేస్తామని, ఎలాంటి సందేహాలు ఉన్నా డి.పి.ఈ.ఓ. జనగామను సంప్రదించాలని, సందేహాలను నివృత్తి చేసుకోగలరని తెలియజేశారు.

# సమాచార హక్కు చట్టాన్ని పరిరక్షించుకుందాం - రాజ్యాంగ హక్కులను కాపాడుకుందాం

**డీబిఎఫ్ రాష్ట్ర నాయకుల పిలుపు**

**హసన్‌పర్తి, అక్టోబర్-12 (ప్రజా జ్యోతి):** సమాచార హక్కు చట్టాన్ని పరిరక్షించుకోవడంతో పాటు భారత రాజ్యాంగ హక్కులను కాపాడాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు రౌతు రమేష్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ పిలుపునిచ్చారు.ఆదివారం హసన్‌పర్తి మండలంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సమాచార హక్కు చట్టానికి ఇరవై ఏండ్లు పూర్తయిన సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రమేష్ కుమార్, చుంచు రాజేందర్ మాట్లాడుతూ అవినీతి పరుల గుండెల్లో గుబులు పుట్టించే ఆయుధం సమాచార హక్కు చట్టమని, ప్రజలు దీన్ని సక్రమంగా వినియోగించి అవినీతిని నిర్మూలించాలని సూచించారు.సమాచార హక్కు చట్టం ప్రభుత్వ రంగ సంస్థల నుండి సమాచారం పొందే అధికారం పౌరులకు ఇచ్చిందని, దీని వల్ల ప్రభుత్వ కార్యకలాపాల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెరుగుతాయని పేర్కొన్నారు.ఇరవై ఏండ్లు పూర్తవుతున్న నేపథ్యంలో అక్టోబర్ 5 నుండి 12 వరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సమాచార హక్కు వారోత్సవాల్లో ప్రతి పౌరుడు, విద్యార్థి, ప్రజాస్వామికవాది ఈ చట్టాన్ని అధ్యయనం చేయాలని కోరారు.ఈ చట్టం ప్రజలకు సాధికారతను కల్పించి, ప్రజాస్వామ్య పాలనను బలోపేతం చేస్తుందని వివరించారు. పౌరులు లిఖితపూర్వకంగా ప్రభుత్వ సంస్థల నుండి సమాచారాన్ని కోరవచ్చుని, సాధారణంగా 30 రోజుల్లోపు అందించాల్సి ఉంటుందని తెలిపారు. అత్యవసర సందర్భాల్లో 48




గంటల్లోపుసమాచారంఇవ్వాల్సిననిబంధనఉందన్నారు.కేంద్రంలో సెంట్రల్ ఇన్ఫర్మేషన్ కమిషన్, రాష్ట్రాలలో రాష్ట్ర సమాచార కమిషన్లు ఈ చట్టాన్ని అమలు చేస్తున్నాయని పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టాన్ని బలహీనపరచేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టాల రూపంలో కుట్రలు పన్నుతోందని, పౌర సమాజం ఈ ప్రయత్నాలను తిప్పికొట్టాలని రమేష్ కుమార్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డీబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల అనిత, జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, జిల్లా ఉపాధ్యక్షురాలు బౌతు రాధ, హసన్‌పర్తి మండల కార్యదర్శి అడేపు రమ, నాయకులు పుల్ల రవి మాజీ సర్పంచ్, ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కుమారస్వామి, గిద్దే స్వామి, రాజు, కిరణ్, మధు, లక్ష్మణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్ల లోపు పిల్లలకు విధిగా పోలియో చుక్కలు వేయించాలి

**- డివిజన్ లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్**

**వరంగల్ సిటీ, అక్టోబర్ 12(ప్రజాజ్యోతి):** ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ విధిగా పోలియో చుక్కలు వేయించాలని 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ అన్నారు. ఆదివారం రంగశాయిపేటలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ ప్రారంభించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐదు సంవత్సరముల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించడం వలన వారికి భవిష్యత్తులో పోలియో వ్యాధి బారిన పడకుండా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి. రమ్య, సిఓ



సుజాత, ఆశా వర్కర్లు, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుడే రాజు" అనే నాయకుడు భగవాన్ దాస్

**-ఎమ్మెల్యే నాయిని - భగవాన్ దాస్ కు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే,మేయర్,కూడా చైర్మన్**





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 12, (ప్రజా జ్యోతి):** బి.ఆర్. భగవాన్ దాస్ వర్ధంతి సందర్భంగా హనుమకొండలోని అశోక జంక్షన్ వద్ద ఉన్న బి.ఆర్ భగవాన్ దాస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,బినగర మేయర్ గుండు సుధారాణి , కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు.అనంతరం ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ భగవాన్ దాస్ స్వతహాగా ప్రజల సమస్యల పట్ల గాఢమైన చైతన్యం కలిగిన నాయకులన్నారు. ఆయన జీవితమే ఒక పోరాటమని వరంగల్ లో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కోసం, ప్రజలకు తాగు సాగునీటిని అందించే దిశగా ఎస్సారెస్పీ కాలువ కోసం ఎన్నో పోరాటాలు చేశారని కొనియాడారు. ఆయన ఉద్యమ జీవితం ఒక ప్రజాస్వామ్యపరమైన ఆశయం కోసం సాగిన నడక. ఎల్ఐసి, బ్యాంకింగ్ రంగాల కార్మికులకు మద్దతుగా ఆయన పోరాటాలు చేసిన విధానం అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచిందన్నారు.భగవాన్ దాస్ ట్రేడ్ యూనియన్ ఉద్యమాల్లో తలమానికంగా నిలిచారని ,కార్మికుల కనీస వేతనాలు, భద్రతా నిబంధనలు, సేవా హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాలు అనేక కార్మికుల జీవన ప్రమాణాలను మార్చాయని తెలిపారు. ఆయన కుమారుడు బి.ఆర్. లెనిన్ కూడా పితామహుని మార్గంలో కొనసాగుతున్నారు. వామపక్ష ఆలోచనలతో జర్నలిజంలో, ప్రజాసేవలో చురుకుగా ఉన్నారన్నారు.భగవాన్ దాస్ జీవితమే ఓ పాఠశాల. ఆయన చూపిన మార్గం ఇప్పటికీ ప్రజల సమస్యలపై ఎలా స్పందించాలో తెలియజేస్తోంది అని అన్నారు.ఆయన సేవలను గుర్తించుకోవడం మాత్రమే కాదు, ఆ సేవల దిశగా మనం ముందుకు సాగడమే నిజమైన నివాళి అని ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తామని నాయిని అన్నారు.

# దేశ చరిత్రలో ఇదే తొలిసారి హైకోర్టు స్టే

**ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు**

**ఆకుల సుభాష్ ముదిరాజ్**



**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 12:** బీసీ రిజర్వేషన్ల పై హైకోర్టు ఇచ్చిన స్టే జీర్ణించుకోలేకపోతున్నామని ఆకుల సుభాష్ ముదిరాజ్ అన్నారు.తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల జీవోను స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ అమలును నిలిపివేస్తూ గురువారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడంపై ఆయన గణపురం లో విలేకరుల సమావేశం లో మాట్లాడారు. దేశ చరిత్రలో నోటిఫికేషన్ విడుదల అయిన తర్వాత ఎప్పుడూ స్టే ఇవ్వలేదు అని చెప్పారు నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత స్టే ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వవద్దని సుప్రీంకోర్టు తీర్పు ఉందని గుర్తు చేశారు. సుప్రీం కోర్టుకు విరుద్ధంగా హైకోర్టు స్టే ఇవ్వడం బీసీ ప్రజల నోరు కొట్టడమేనని నోటికాడ అన్నం ముద్ద లాక్కోవడమేనని ఆవేదన వ్యక్తం చేశారు.బీసీలంటే ఇంత చిన్నచూపు నిర్లక్ష్యమా అని ప్రశ్నించారు.ప్రభుత్వం తన వంతు ప్రయత్నం చేసుకుంటూ వస్తుందని చెప్పారు.దీని వెనుక ఏదో కథ నడిచినట్లు అనుమానాలు ఉన్నాయన్నారు.

# విద్యుత్ అంతరాయము

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 12:**

ఈనెల 13 తేది సోమవారం రోజున 11కేవీ గణపురం మండలం నగరంపల్లి ఫీడర్ లో విద్యుత్ లైన్ మరమత్తులు చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమం జరుగు తున్నాయి, కావున ఉదయం 09:00 గంటల నుండి మధ్యానం 01:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం జరుగును, కావున అట్టి ఫిడర్ పరిది లోని విద్యుత్ వినియోగ దారులు సహకరించగలరని విద్యుత్ ఏ ఈ వెంకటరమణ తెలిపారు.

# నిచ్చితార్థంనకు హాజరై కాబోయే వదువరులను ఆశీర్వదించిన

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 12:**

హన్మకొండలోని మడికొండలో వినాయక ఫంక్షన్ హాల్లో జరిగిన ములుగు నియోజక వర్గం వెంకటాపూర్ మండలం మాజీ జడ్పీటీసీ మల్క అమరావతి రమేష్ కుమార్తె నిశ్చితార్థంనకు హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు వారి వెంట మాజీ సర్పంచ్ చాతారాజు శ్రీధర్ రావు కాంగ్రెస్ నాయకులు తదితరులు వున్నారు.

# మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించిన

**మాజీ సర్పంచ్ అశోక్ రెడ్డి**

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 12:**

గణపురం మండలం ధర్మారావుపేట లో పూజారి మల్లయ్య ఇటీవల మరణించారు వారి కుటుంబ సభ్యులను మాజీ సర్పంచ్ వొద్దుల అశోక్ రెడ్డి పరామర్శించరు వారివెంట ప్రభుత్వ ఉపాధ్యాయులు సారంగపాణి, చంద్రమౌళి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు



# బుద్దారంలో కే అర్ బి న్యూట్రిషన్ సెంటర్ ప్రారంభించిన

### గణపురం మాజీ వైస్ ఎంపిపి విడిదినేని అశోక్

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 12:** గణపురం మండలం బుద్దారం



గ్రామంలో ఆదివారం గణపురం మండల మాజీ వైస్ ఎం పి పి విడిదినేని అశోక్ కే ర్ బి న్యూట్రిషన్(కోరే రాజా బాబు) సెంటర్ ప్రారంభం చేసారు అనంతరం అశోక్ మాట్లాడుతూ ప్రజలు అందరు ఈన్యూట్రీషన్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. యువత కాలిగా ఉండకుండా రాజబాబు లాగా ఏదయినా స్వయం ఉపాధిమార్గంచూసుకోవాలని యాచించారు.వారివెంట మాజీ సర్పంచ్ గంద్ర ఆగంరావు మాజీ సర్పంచ్ మునుకుంట్ల సంగయ్య భూపాలపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంగ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితురాలి కూతురు అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరిక

### బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**జనగామ (కొడకండ్ల) అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి) :** స్నేహితురాలు



కూతురు అనారోగ్యంతో పరిస్థితి విషమించి హైదరాబాదులోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, స్నేహితురాలి కుటుంబం ఆర్థిక ఇబ్బందులలో ఉంది అన్న విషయం తెలిసుకున్న తోటి స్నేహితులు జనగామ జిల్లా కొడకండ్ల మండల కేంద్రంలో వారు ఏర్పాటు చేసుకున్న బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో అధ్యక్షుడు ప్రసన్న కూమార్, బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ, ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్, కొడకండ్ల గ్రామ పెద్దలు, జడ్పి హెచ్ఎస్ మిత్రుల సహకారంతో 1,05,400 కేవలం 24 గంటల వ్యవధిలోనే సేకరించారు. శనివారం తోటి మిత్రులతో కలిసి హైదరాబాదులో ని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పాపని, తల్లి తండ్రులను పరామర్శించడంతో పాటు సేకరించిన 1,05,400 రూపాయలను వారికి అందించి, డాక్టర్లతో పాప ఆరోగ్యం గురించి మాట్లాడి తల్లి తండ్రులకు ధైర్యం తెలపడం జరిగింది. ఈ సందర్భంగా తల్లి తండ్రులు బెస్ట్ ఫ్రెండ్స్ సోసైటీ ద్వారా అందించిన డబ్బుల కన్నా వారు చూపించిన ప్రేమను, అందించిన ధైర్యాన్ని జీవితంలో మర్చిపోలేమని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ అధ్యక్షుడు ప్రసన్న కూమార్, ఉపాధ్యక్షులు నర్మెట మమతా రాణి , ఎరుకలి రాజు , బిఎఫ్ఎస్ ఎలక్షన్ టీం రవి చిలుసాని పెటిక, కోశాధికారి గుర్రం రమేష్, కార్యదర్శులు పసునూరి సురేష్, వల్లూరి ఉపెందర్, సహయకార్యదర్శి. మైలపాక అంజి, సలహాదారులు. కొంద్రాతి, నరేష్, ఎన్నం, అంబదాస్, ఈరెంటి నిర్మల, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# అనాదాశ్రమంలో అన్నదాన కార్యక్రమం

**వరంగల్ సిటీ, అక్టోబర్ 12(ప్రజాజ్యోతి):**

వరంగల్ జిల్లా ఉద్యోగుల జాక్ చైర్మన్, టీఎన్జీవోస్ అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ కూతురు దివంగత కీ.శే డాక్టర్ ప్రత్యూష 36వ జయంతి సందర్భంగా అనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఆదివారం నగరంలోని అతిధి అనాధ ఆశ్రమంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుక నిర్వహించి పిల్లలకు అన్న వితరణ చేశారు. ఈ సందర్భంగా రామ్ కిషన్ మాట్లాడుతూ తన కూతురు ప్రత్యూష జ్ఞాపకార్థం సేవ చేయాలనే ఉద్దేశంతో అనాథలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరు కూడా సేవా కార్యక్రమాలు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాజు వేణుగోపాల్, రాష్ట్ర కార్యదర్శి వేముల వెంకటేశ్వర్లు, సహాధ్యక్షులు హేమానాయక్, సిటీ అధ్యక్షులు శంకేష్ రాజేష్, జిల్లా నాయకులు సందీప్, గణేష్, నాగేశ్వరరావు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




# ప్రజా వ్యతిరేకతను మూట గట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధి లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### బిజెపిపై నెపం నెట్టేందుకు కుట్ర

### బీజేవైఎం కలాశాలాల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 12:** 6 గ్యారంటీలు 420 హామీలనిచ్చి ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలలో తీవ్ర వ్యతిరేకత ఉండడాన్ని గమనించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓటమి భయంతోనే స్థానిక సంస్థలఎన్నికలనునిర్వహించేందుకుభయపడుతున్నాడని బీజేవైఎం కలాశాలాల విభాగంరాష్ట్ర కన్వీనర్ మంద మహేష్ ఆరోపించారు.ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఒకపక్క ఇచ్చిన హామీలను నెరవేర్చకుండానే యూరియా కొరతతో రైతులను ఇబ్బంది పెట్టిన తీరు పట్ల కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు ఆగ్రహావేశాలతో ఉండడం సెప్టెంబర్ 30 లోపు స్థానిక ఎన్నికలను నిర్వహించాలని హైకోర్టు తీర్పు ఇవ్వడంతో ఇచ్చిన తీర్పు ప్రకారంగా ఎన్నికలకు పోతే ఎలాగైనా ఓడిపోతామనే భయంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తూతూ మంత్రంగా మళ్ళీ తీర్పు ఇచ్చిన కోర్టునే ఎన్నికలను ఆపే విధంగా కుట్రలు పన్ని బీసీ రిజర్వేషన్ల అంశాన్ని ఎరగా చూపి స్థానిక ఎన్నికల నుండి తప్పించుకోవడానికి ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసి డ్రామా ఆడి బీసీలను బలి పశువు చేసింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని మంద మహేష్ అన్నారు బీసీ రిజర్వేషన్ల హామీ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అమలు చేయాల్సింది కాంగ్రెస్ పార్టీ కానీ చట్టాలకు విరుద్ధంగా ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా వెళ్లి ఆ నేపాన్ని బిజెపిపై నెట్టేందుకు,బురద చల్లేందుకు ప్రయత్నిస్తున్న



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేషాలన్ని ప్రజలు గమనిస్తున్నారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే చట్టబద్ధత లేని జీవో ద్వారా ఎన్నికల షెడ్యూల్ ఎలా ప్రకటిస్తారని నిలదీశారు రాష్ట్ర ప్రభుత్వం కోర్టులో వాదించినట్టు గవర్నర్ దగ్గర బీసీ రిజర్వేషన్ల బిల్లు మూడు నెలలు పెండింగ్ లో ఉంటే ఆ బిల్లు పాస్ అయినట్లే అని వాదించారు కదా మరి ఆ బిల్లు ఆధారంగానే షెడ్యూల్ ఇచ్చి ఉంటే బాగుండేదని, ఇక్కడే బీసీ సమాజానికి అర్థమవుతుంది. మీ చిత్తశుద్ధి ఏ పాటిదోనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎలక్షన్లను నిర్వహించాలా వద్దా బీసీలకు రిజర్వేషన్లను ఇవ్వాలా వద్దా అనే మీ చిత్తశుద్ధిని ప్రజలు గమనిస్తున్నారన్నారు బీసీ సమాజానికి 42 శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు బిజెపికి ఎలాంటి అభ్యంతరం లేదన్నారు అందుకే బిజెపి రాజ్యసభ సభ్యుడు ఎంపీ ఆర్ కృష్ణయ్య రిజర్వేషన్ కు అనుకూలంగా రాష్ట్ర హైకోర్టులో బీసీ రిజర్వేషన్ల కేసులో ఇంప్లీడ్ వాదనలు వినిపించారన్నారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ రాజకీయ స్వలాభం కోసం బీసీల మనోభావాలతో ఆటలాడుకుంటే సహించబోమని త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించకుంటే బీసీల తిరుగుబాటు తప్పక ఉంటుంది అని మంద మహేష్ హెచ్చరించారు.

# కొత్తకోట రచనలు సామాజిక మార్పు కలిగిస్తాయి

### కేంద్ర సాహితీ అకాడమీ అవార్డు గ్రహీత అంపశయ్య నవీన్



సుధీర్ఘ కాలం పోలీస్ శాఖలో తాను పనిచేసిన తన గురించి ఈ సంపుటిలో ప్రస్తావించకపోవడం గమనార్హమని. ముఖ్యంగా ఈ సంపుటి పూర్తిగా నవరసాలతో కూడిన వుందని, పోలీసులను కూడా చులకనగా చూడవద్దని, వారుసైతం ప్రాణత్యాగాలు చేస్తూ దేశ సేవ చేస్తున్నవారే అంటూ సంపుటిలో కొత్తకోట చక్కగా వివరించడం జరిగిందని. సమాజాన్ని ప రి శీ లి ం చి , స వ ా జ ం లో జరుగుతున్నటువంటి మానవనీయమైన సంఘటనలపై చలించి,స్పందించే మనస్సు వున్నవారు, తన భావాలను అక్షర రూపంలో రూపంలోకి మార్చగలిగిన వారే కవితలు, నవలలు వ్రాయగలరని, రాబోవు రోజుల్లో

**హన్మకొండ 12 అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి రచనలు సామాజికంగా మార్పు కలిగించే విధంగా వున్నాయని కేంద్ర సాహితీ అవార్డు గ్రహీత అంపశయ్య నవీన్ తెలిపారు. మిత్ర మండలి అధ్వర్యంలో విశ్రాంత ఐపిఎస్ అధికారి కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి రచించిన పుంజు తోక సంపుటి అవిష్కరణ సభను ఆదివారం హన్మకొండలోని వాగ్దేవి కళాశాలలో సమావేశ ప్రాంగణంలో ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి కేంద్ర సాహితీ అవార్డు గ్రహీత అంపశయ్య నవీన్ ముఖ్య అతిథిగా పాల్గోన్న ఈ కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వల చేసారు. అనంతరం అంపశ్య నవీన్ చేతుల మీదుగా కొత్తకోండ శ్రీనివాస్ రెడ్డి రచించిన “పుంజు తోక” సంపుటిని అవిష్కరించారు. ఈ సందర్భంగా అచార్య బన్న అయిలయ్య, నాగిళ్ళ రామశాస్త్రి, వి.ఆర్ విద్యార్థి పుంజు తోక సంపుటిలోని కవితలపై అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ విశ్లేషణాత్మకంగా వివరించడం జరిగింది. అనంతరం ముఖ్య అతిధి అంపశయ్య నవీన్ మాట్లాడుతూ కొత్తకోండ శ్రీనివాస్ రెడ్డి రచించిన “పుంజు తోక” సంపుటిలోని సామాజిక స్ఫూర్తి కలిగించే రీతిలో కవితలు వున్నాయని. కొత్తకోట కవితలు అభ్యుదయ రచనలుగా వున్నాయి కావున శ్రీనివాస్ రెడ్డి అభ్యుద కవిగా భావిస్తున్నానని.

కొత్తకోండ శ్రీనివాస్ రెడ్డి ద్వారా మరిన్ని అభ్యుదయ రచనలు రావాలని అంపశయ్య కోరారు. విశ్రాంత ఐపిఎస్ అధికారి కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ నాకు ప్రత్యేక అనుభూతులను మిగిల్చింది, నేను ఇక్కడ ట్రైనింగ్ఏఎస్పీగా పనిచేయడంతో పాటు, ఇదే జిల్లా ఏస్పీగా పనిచేసే భాగ్యం తనకు కలిగిందని. విద్యార్థి దశ నుండి కవితలు రాయడం అలవాటని, నేను వ్రాసిన కొన్ని అనాడే ప్రచురితం అయ్యాయని, పోలీస్ అధికారి అయ్యాక నా అనుభవాలను కేవలం నావరకు మాత్రమే పుస్తకంలో వ్రాసుకునేవాడినని ఈ పుస్తకం రాయడంలో ఎంతో మంది శ్రీశ్రీ,చలం, కాళోజీ లాంటి కవులతో పాటు సినీ దర్శకులు సత్యజిత్‌రే, నర్సింగరావు లాంటి నాకు స్ఫూర్తి నిచ్చారాని, ముఖ్యంగా సాహిత్యమనేది సంస్కరం అందించడం మానవ విలువలను కాపాడుతుందని కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.చివరగా ఈ కార్యక్రమములో వరంగల్ సాహిత్యవేత్త మల్యాల మనోహర్ రావు కొత్తకోండ శ్రీనివాస్ రెడ్డితో వున్న పరిచయాన్ని తెలియజేస్తూ ముగింపు ప్రసంగాన్ని చేసారు. ఈ కార్యక్రమములో ట్రై సిటికి చెందిన సాహిత్యవేత్తలతో పాటు, పోలీస్ అధికారులు, ఉద్యోగులు, పాల్గోన్నారు.

# నరకాసుర వధ ఉత్సవానికి ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు ఆహ్వానం



**వరంగల్ సిటీ, అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి):**
ప్రాచీన ఆచారాలను, సంస్కృతి సాంప్రదాయాలను, గతంలో జరిగిన సంఘటనలను నేటి తరానికి తెలియజేయడానికి నరకాసుర వధ లాంటి ఉత్సవములు ఎంతో ఉపయోగపడతాయని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. దీపావళి పండుగ సందర్భంగా ఈ నెల 19వ తారీఖున ఉర్సు గుట్ట కుడా మైదానంలో జరుగు నరకాసురవ ఉత్సవాలకు విశిష్ట అతిథిగా విచ్చేయాలని ఆదివారం ఉత్సవ కమిటీ అధ్యక్షులు మరుపల్ల రవి ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రకు శాలువ కప్పి ఆహ్వాన పత్రికను అందజేశారు. గత 23 సంవత్సరాల నుండి ఉర్సుగుట్ట కూడా ప్రాంగణంలో 58 అడుగుల ఎత్తుతో ఉన్న నరకాసుర విగ్రహమునకు బాంబులు అమర్చి పేల్చి వేస్తున్నామని మరుపల్ల రవి అన్నారు. ఈ సందర్భంగా రవిచంద్ర మాట్లాడుతూ నరకాసుర వధ ఉత్సవాలకు తప్పనిసరిగా హాజరు అవుతానని నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని కమిటీకి తెలియపరిచినారు. ఇట్టి కార్యక్రమంలో నరకాసుర వధ ప్రతినిధులు కనుకుంట్ల రవి, మరుపల్ల గౌతం, ఆవునూరి రామ్మూర్తి, దూడే బాల కొమురెల్లి, వనం కుమార్, శెట్టి మోహన్, అన్న కుమారస్వామి, టంటం నరసింహ, ఆవునూరు ఐలేశం, మరుపల్ల శివ, గౌడ రాము, కాటం సతీష్, ద్రౌపతి సురేష్ లు ఉన్నారు.

# ప్రజావాణి ద్వారా జిల్లాలో ప్రజా సమస్యలకు వేగవంతమైన పరిష్కారం



**హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హనుమకొండ అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి):**
హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో ఆదివారం (సోమవారం) ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.కలెక్టరేట్ సమావేశ హాలులో జరిగే ఈ కార్యక్రమంలో ప్రజల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అర్జీలను స్వీకరించనున్నారు. ప్రజలు తమ వ్యక్తిగత, సామాజిక, భూసంబంధ, పౌరసేవల సమస్యలను సంబంధిత విభాగాధికారులకు సమర్పించవచ్చని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి ద్వారా జిల్లాలో ప్రజా సమస్యలకు వేగవంతమైన పరిష్కారం సాధించడం లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతి వారం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ప్రజలు తమ సమస్యలను పత్రాలతో సహా స్పష్టంగా సమర్పించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో విభిన్న శాఖల అధికారులు పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించి, తక్షణ పరిష్కారం లేదా సంబంధిత శాఖలకు పంపించే చర్యలు తీసుకోనున్నారు.

# మిడ్కో సాహిత్యం ఆదివాసీ జీవితాల ప్రతిబింబం

**-మహిళా లోకానికి రేణుక గర్వకారణం -సాహిత్య సమగ్ర ఆవిష్కరణ సభలో వక్తలు**



**హనుమకొండ అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి):**
ఆదివారం హరిత కాకతీయ హెూటల్‌లో దొడ్డి కొమరయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మిడ్కో సమగ్ర సాహిత్య ఆవిష్కరణ కార్యక్రమంలో పలువురు సాహితీవేత్తలు, ఉద్యమకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిడ్కో తల్లి జయమ్మ తన కూతురు పట్ల గర్వం వ్యక్తం చేశారు. రేణుక పుట్టడం తనకు ఎన్నో జన్మల పుణ్యఫలం అని ఆమె భావోద్వేగంతో పేర్కొన్నారు. మిడ్కో మరణించలేదని, ఆమె రచనల ద్వారా ఎప్పటికీ బతికే ఉంటుందని వ్యాఖ్యానించారు. దండకారణ్యం, ఆదివాసీ ప్రాంతాల్లో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలను ఎవరికి తెలియని విషయాలను ఆమె రచనల ద్వారా ప్రపంచానికి తెలియజేసిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రభుత్వం ఆమె రచనల్లో ప్రస్తావించిన సమస్యలను గుర్తించాలని, మేధావులు ఈ దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సాధారణ మధ్యతరగతి కుటుంబానికి చెందిన రేణుక మహిళల సమస్యలను తన కథల్లో ప్రతిబింబించిందని, ఆ కథలను మహిళలతోపాటు పురుషులు కూడా చదివి ఆచరణలో పెట్టాల్సిన అవసరం ఉందని వక్తలు అభిప్రాయపడ్డారు.దొడ్డి దొమ్మరయ్య ఫౌండేషన్ సలహాదారుడు నరసింహులు మాట్లాడుతూ, మిడ్కో వలస కూలీలపై చేసిన అధ్యయనం "విముక్తి బాటలో" అత్యంత విలువైన పరిశోధనాత్మక రచనగా నిలిచిందని తెలిపారు. ఆయన మాట్లాడుతూ, ఆ పుస్తకం చదివితే కొమురం భీం, హైమన్ డార్ఫ్ నివేదికలు గుర్తుకు వస్తాయని చెప్పారు. నాడు ఉన్న పరిస్థితులు ఇప్పటికీ పెద్దగా మారలేదని ఆయన అభిప్రాయపడ్డారు. వలస జీవుల దుఃఖం, వారి జీవితంలోని చేదు అనుభవాలు మిడ్కో రచనలో స్పష్టంగా కనిపిస్తాయని పేర్కొన్నారు. వలసలు ఎందుకు పెరుగుతున్నాయనే అంశాన్ని ఆమె సమగ్రంగా వివరించిందని అన్నారు. 1947లో దేశ స్వాతంత్ర్య సమయానికి 9 శాతం జనాభా ఉన్న ఆది వాసులు ప్రస్తుతం 40 శాతం భూమిని కోల్పోయారని వివరించారు. ఈ పరిస్థితులకు ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ కారణాలే కారణమని చెప్పారు. వ్యవసాయ, అటవీ ఉత్పత్తులు తగ్గిపోవడం వలసలకు దారితీస్తోందని ఆయన పేర్కొన్నారు. కేవలం అవసరాల కోసమే కాకుండా, ఇప్పుడు సెల్‌ఫోన్లు, మోటార్ సైకిళ్ల వంటి వస్తువులు కొనడానికి కూడా ఆదివాసీలు వలస వెళ్తున్నారని చెప్పారు. నిర్బంధం పెరిగినా వలసలు తగ్గడం లేదని ఆయన అన్నారు. ఆది వాసుల ఆహార అలవాట్లు, వారు అనుభవిస్తున్న కష్టాలు ఆమె సాహిత్యంలో అత్యంత సున్నితంగా ప్రతిబింబించాయని పేర్కొన్నారు. మిడ్కో రచించిన ఈ నివేదికను ప్రభుత్వం, మేధావులు కలసి సమగ్రంగా పరిశీలించి, అందులో ప్రస్తావించిన సమస్యలను నిర్మూలించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.మిడ్కో రచనలను సమీకరించిన రవీందర్ ఆమె కథలు భావోద్వేగాల సారాంశమని పేర్కొన్నారు. ఆమె 13 సంవత్సరాల అనుభవం సాహిత్యంలో ప్రతిబింబించి, మన జీవితాన్ని మన చేతుల్లోకి తీసుకునే ధైర్యాన్ని నేర్పిందని అభిప్రాయపడ్డారు. మిడ్కో కేవలం కల్పన వరకే ఆగిపోలేదని.. ఉన్నత స్థాయిలో వ్యక్తీకరించారన్నారు. మన జీవితాన్ని మన చేతుల్లోకి తీసుకోగలగాలన్న ఆకాంక్షను మిడ్కో వెలిబుచ్చారన్నారు. మన చుట్టూ జరిగే ప్రతి చిన్న మార్పును గమనించాలని.. దానిపై స్పందించాలన్నారు. దండకారణ్య ఉద్యమ నిర్మాత లంక పాపిరెడ్డి మాట్లాడుతూ.. మిడ్కో సమాజాన్ని అనేక కోణాల్లో విశ్లేషించిందని చెప్పారు. ఆమె రచనల్లో బస్తార్ ప్రాంతంలోని అఘాయిత్యాలు, ఆదివాసీల సంస్కృతి విచ్ఛిన్నం, మహిళల కష్టాలు సున్నితంగా ప్రతిబింబించాయని పేర్కొన్నారు. బాహ్య ప్రపంచానికి తెలియనివి ఆదివాసుల పుట్టుక , చావులు.. వారి కల్చర్ ను.. బయటి సమాజం ప్రభావంతో ఏ విధంగా మార్పులు చెందాయో ధైర్యంగా వివరించిన ధీరురాలు అన్నారు. ఆపరేషన్ కగార్ అంతిమ యుద్ధమని పాలకవర్గం భావిస్తుందని.. కానీ అది పాలకులకే మాత్రమేనని.. ప్రజలకు కాదు అన్నారు. కేంద్రం వివిధ బలాలను ప్రయోగించిందని.. మిగిలింది సైన్యమేనని అన్నారు. ఇన్ని ప్రయోగించినప్పటికీ, ప్రజల ఆశలు మాత్రం సజీవంగానే ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ సంక్షోభ సమయంలో సైద్ధాంతిక సమస్యలు వస్తే రావొచ్చని.. ఇది అవకాశ వాదుల సంక్షోభం మాత్రమేనని అన్నారు. తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకురాలు రమక్క మాట్లాడుతూ.. రేణుక ఉద్యమంలో నిస్వార్థంగా పనిచేసిన వ్యక్తిగా పేర్కొంది. ఆమె చదువుకుంటూనే ఆదివాసులకు అక్షరజ్ఞానం అందిస్తూ, సాయుధ పోరాటంలో భాగస్వామ్యురాలిగా నిలిచిందని వివరించారు. సంపద వికేంద్రీకరణ జరగకపోతే ఫాసిసం పెరుగుతుందని ఆమె చెప్పిన అంశాలను గుర్తుచేశారు.డీకే ఫౌండేషన్ కన్వీనర్ అస్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. మిడ్కో రచనలను సమాజానికి దారి చూపే దీపస్తంభంగా పేర్కొన్నారు. ఆమె మల్లె పూవు నుంచి మోదుగు పూవుగా మారిందనే విషయాన్ని ప్రస్తావించారు. ఆమె సాహిత్యం మార్పు పయనాన్ని సూచించిందని వివరించారు. పిడికెడు మందితో ప్రారంభమైన డీకే ఫౌండేషన్ నేడు ఎన్నో కార్యక్రమాలకు వేదిక అయిందన్నారు. ప్రభుత్వమే దొడ్డి కొమురయ్య వర్ధంతిని అధికారికంగా జరపడం అభినందనీయమన్నారు. ఆస్నాల విమల మాట్లడుతూ చిన్నతనం నుంచే రేణుక చైతన్యవంతురాలని, ఉద్యమాల పట్ల ఆకర్షితురాలని, ఆమె రచనలు స్త్రీ జీవితంలోని సున్నితమైన అనుభవాలను ప్రతిబింబించాయని పేర్కొంది.జిలకర శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో సమసమాజం సాధ్యమవ్వాలంటే పెట్టుబడిదారీ వ్యవస్థను ఎదుర్కోవాలని, ప్రజా పోరాటాల ద్వారానే మార్పు సాధ్యమని సూచించారు. రాబోయే ఫాసిసజాన్ని ఎదుర్కొవాలని పిలుపునిచ్చారు. గోరేటి అరుణ మాట్లాడుతూ.. మిడ్కో కథలు మధ్యతరగతి మహిళల జీవిత అనుభవాలను ప్రతిబింబించాయని, మహిళలు ఆర్థికంగా ఎదగాల్సిన అవసరం ఉందని వివరించారు. ఆమె రచనలలోని "వ్యక్తిత్వం" కథ స్త్రీ జీవితంలోని సంఘర్షణలను స్పష్టంగా చూపించిందని తెలిపారు.మిడ్కో కాలం కత్తిమీద నడిచిన సాహిత్యయోధురాలని పేర్కొన్నారు.అమ్మ కోసం, గంగి మెట్ల మీద కథలు, వంటి కథల్లో మహిళా బాధలు, విప్లవ విశ్వాసం ప్రతిఫలించాయని శాఖమూరి రవి చెప్పారు.సీపీఐ(ఎంఎల్) నాయకుడు అప్పారావు మిడ్కో పేరు కడవెండి చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందని అన్నారు. ఫాసిజానికి వ్యతిరేకంగా సమష్టిగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.దొడ్డి కొమరయ్య ఫౌండేషన్ సలహాదారుడు నరసింహులు వలస కూలీలపై మిడ్కో చేసిన అధ్యయనం "విముక్తి బాటలో" సామాజిక పరిశోధనలో ప్రత్యేక స్థానం కలిగించిందని అన్నారు. 1947 నుంచి ఆదివాసీలు తమ భూములను కోల్పోతూ వచ్చిన పరిస్థితిని ఆమె సాహిత్యం ప్రతిబింబించిందని వివరించారు.

